## బోరంచ పోచమ్మను దర్శించుకున్న జిల్లా కలెక్టర్



బోరంచ నల్లపోచమ్మను దర్శించుకుంటున్న జిల్లా కలెక్టర్

**మనూర్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** మండలంలోని బోరంగ గ్రామంలో కొలువుండి భక్తులచే నిత్య పూజలందుకుంటున్న బోరంచ నల్లపోచమ్మ ఆలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న జిల్లా కలెక్టర్‌ను ఆలయ మర్యాదలతో అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా కలెక్టర్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌ను ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు చేసి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## మహిళ హత్య కేసులో 9 మందికి జీవిత ఖైదు

**జహీరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** మహిళను హత్య చేసిన కేసులో 9 మందికి జీవిత ఖైదు విధిస్తూ సంగారెడ్డి జిల్లా అదనపు సెషన్ న్యాయమూర్తి జి సుదర్శన్ తీర్పు వెలువరించారు. ఇందుకు సంబంధించి సిఐ రాజు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.... మండలంలోని కాశీంపూర్ గ్రామంలో 2016లో వడ్ల నరసమ్మ జహీరాబాద్‌లో అద్దెకు ఉంటూ తనకు వచ్చే వితంతు పెన్షన్ కొరకు కాసింపూర్ గ్రామానికి వెళ్లగా గ్రామానికి చెందిన వడ్ల వడ్ల వీరన్న కూతరు బాల్య వివాహం చేస్తుండగా సదరు సమాచారాన్ని అధికారులకు నర్సమ్మ చేరవేడయంతో అధికారులు బాల్య వివాహాన్ని నిలిపివేశారు. వివాహాన్ని అడ్డుకుందున్న అనుమానంతో 2016లో వడ్ల నర్సమ్మను గ్రామానికి చెందిన వడ్ల వీరన్న, వడ్ల ప్రభువు, వడ్ల ప్రశాంత్, వడ్ల వెంకట్, వడ్ల సంతోష్, వడ్ల రేఖ, వడ్ల ప్రభావతి, వడ్ల ఈశ్వరమ్మ, వడ్ల శ్రీకాంత్‌లు హత్య చేశారన్నారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి శుక్రవారం నర్సమ్మను హత్య చేసిన 9 మందికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పిటన్లు సిఐ రాజు పేర్కొన్నారు.

# ప్రజాపాలనలో 'సదరం'గోల ..!

### -చేయూత పథకం ద్వారా లబ్ధిపొందేందుకు అగచాట్లు పడుతున్న వికలాంగులు



దరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్, డిసెంబరు28, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభయహస్తం పథకంలో లబ్ధిపొందాలనుకుంటున్న అసహాయులైన ప్రజలు నానా అగచాట్లు పడాల్సిన దౌర్భాగ్యంలో కొట్టుమిట్టాడుతున్నారు. నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటయిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల హామీలో భాగంగా తీసుకున్న ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు కసరత్తు చేసిన ప్రభుత్వం ఇటీవల డిసెంబర్ 28నుండి జనవరి 6వరకు దరఖాస్తులను అందచేయాలని సూచించిన మేరకు మహాలక్ష్మి పథకం, రైతుభరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు పథకం, గృహజ్యోతి పథకం, చేయూత పథకంలకు అర్హులైన లబ్ధిదారులు నిర్ధేశించిన స్థలాల్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఈ మేరకు లబ్దిదారులు దరఖాస్తులు సమర్పించుకుంటున్నప్పటికీ ఇందులో చేయూతపథకం ద్వార లబ్ధిపొందాలనుకున్న వికలాంగులకు మాత్రం చుక్కెదురవుతోంది. ప్రభుత్వం రూపొందించిన దరఖాస్తు ఫారంలో చేయూత పథకానికి సంబంధించిన అర్హులు తాము ఆరు వేల రూపాయల లబ్ధిపొందానుకుంటున్నా కనుచూపుమేరలో అలాంటి అవకాశాలు లేకుండా ప్రభుత్వం చాలా చక్కగా మెలికపెట్టి తమను తికమకపెడుతోందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ దరఖాస్తు ఫారంలో దరఖాస్తులు చేసుకుంటున్న అబ్ధిదారుల్లో ప్రధానంగా వికలాంగులు సరైన పత్రాలను సదరం ధృవీకరణ పత్రం లేకపోవడంతో దిగాలుపడుతున్నారు. ఎంతోకాలంగా తాము కనీసం నడవలేకపోతుప్పటికీ అలాగే చేతులు వంకర్లు తిరిగిపోయినా ఈ పథకానికి ఖచ్చితంగా తాము అర్హులమని చూసేవారికి చూసునతన్నవారి కళ్ళముందు కనబడుతున్నా ఆ సదరం ధృవీకరణ పత్రం తమ వద్ద లేకపోవడంతో దరఖాస్తు సమర్పించకుండా వెనుదిరిగి రావాలసిన పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తోందని ఊసూరుమంటున్నారు. ఈ సదరం విషయంలో అర్హులైన అబ్ధిధారులు లబోదిబోమంటున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుని సరైన వికలాంగులకు న్యాం జరిగేలా ఒక ప్రణాళిక ప్రకారం ఓ నిర్ణయం తీసుకుని తమకు చేయూత నందించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సదరం పత్రం లేకపోవడంతో తాము వికలాంగులైనప్పటికీ ఒక ఫించను మాత్రమే పొందే అవకాశం కలుగుతూ రెండువేల రూపాయలను నష్టపోవాల్సి వస్తుందని వికలాంగులు దిగాలు పడతున్నారు.

# ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టరు డాక్టరు శరత్





దరఖాస్తులు స్వీకరిస్తున్న అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

**నారాయణఖేడ్, డిసెంబర్ 29 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన వారు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టరు డాక్టరు శరత్ అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో రెండవ రోజైన ప్రజా పాలన కార్యక్రమం సభను సందర్శించి తనిఖీ చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయా కౌంటర్లను పరిశీలించారు. కలెక్టరుకు ప్రజలు అందజేసిన ఆరు గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టరు మాట్లాడు తూ ప్రజలు భయందోనలకు గురికాకుండా వచ్చే నెల 6వ తేది వరకు దరఖాస్తులు ఆయా గ్రామాల్లో నిర్వహించి ప్రజా పాలన సభల్లో అందజేయవచ్చునని తెలిపారు. గ్రామంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి పంచాయతీ కార్యదర్శుల ద్వారా కూడా దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందని తెలిపారు. అధికారులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటుటో ఉండి ప్రజలు పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలను తప్పులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో ప్రజలు అదికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ , ఎంపీపీ అధ్యక్షురాలు చాందీబాయి , డిపి.ఓ, డిఎఫ్ఓ, ఆర్డీఓ వెంకటేష్, ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి, డీఎస్పీ వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్ నాయక్, వినోద్‌పాటిల్, రమేష్‌చౌహన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తాహేర్‌అలీ, అధికారులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### హుస్నాబాద్ మండలంలో

**హుస్నాబాద్, డిసెంబరు29, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా స్వీకరిస్తున్న దరఖాస్తు సెంటర్లు హుస్నాబాద్ పట్టణంతో పాటు మండలంలోని మహ్మదాపూర్, మీర్జాపూర్ గ్రామాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు దరఖాస్తు పూర్తి చేసే విదానంతో పాటు ప్రజలకు ఉన్న సందేహాలను నివృతి చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం ద్వార అందిస్తున్న ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రతీ ఒక్కరు కచ్చితంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ తహశీల్దార్ రవిందర్‌రెడ్డి, మీర్జాపూర్ సర్పంచ్ తరాల లతమహేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా పని చేయాలి

### -వ్యక్తులపై నిఘా పెట్టాలి
### : అడిషనల్ డీసీపీ ఎస్.మల్లారెడ్డి





అపరేషన్ స్మైల్ వాల్ పోస్టర్‌ను అవిష్కరిస్తున్న శాంతి భద్రతల అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి తదితరులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా పని చేయడంతో పాటు బాల బాలికలతో భిక్షాటన చేయించిన పనిలో పెట్టుకున్న వ్యక్తులపై నిఘా పెట్టాలని నోడల్ అధికారి శాంతి భద్రతల అడిషనల్ డీసీపీ ఎస్.మల్లారెడ్డి పోలీసు అధికారులను అదేశించారు. అపరేషన్ స్మైల్ ఎక్స్ నిర్వహణపై కేర్ టేకర్స్‌తో శుక్రవారం వివిధ శాఖల అధికారులతో సీపీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. 18 యేండ్లలోపు తప్పిపోయిన వదిలివేయబడిన పిల్లలు, బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు ఉంటే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం లేదా రిహాబిలిటేషన్ సెంటర్‌కు పంపించడం చేయాలన్నారు. బాల కార్మికులతో బలవంతంగా భిక్షాటన, వెట్టి చాకిరీ చేయించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకునేలా ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బందిని నియమించడం జరుగుతుందన్నారు. అత్యాధునిక టెక్నాలజీ దర్బన్ యాప్ ద్వారా పిల్లలను గుర్తించడం సులభతరమవుతుందన్నారు. ప్రతి డిపార్టుమెంట్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో రెస్క్యూ నిర్వహించడం చాలా అవసరమన్నారు. సిద్దిపేట డివిజన్‌కు ఎస్ఐ వెంకటరెడ్డి, గజ్వేల్‌కు ఎస్ఐ యాదిగిరెడ్డి, హుస్నాబాద్‌కు ఎస్ఐ వివేక్‌లతో పాటు నలుగురు పోలీసు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రజలు సహకరించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులతో పని చేయిస్తున్న, వెట్టి చాకిరీ చేయిస్తున్న వెంటనే ఎస్ఐ నంబర్లకు లేదా డయల్ 100 లేదా పోలీసు కంట్రోల్ రూం సెల్ నంబరు 8712667100కు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉండచం జరుగుతుందన్నారు.

సమావేశంలో పోలీసు అధికారులు దుర్గ, గురుస్వామి, వికార్‌బాబా, వివిధశాఖల అధికారులు బాల్‌చంద్రం, రఘునాథ్‌స్వామి, కనకరాజు, రేష్మబేగం తదితరులు పాల్గొన్నారు. అనంతరం అపరేషన్ స్మైల్ వాల్ పోస్టర్‌ను అవిష్కరించారు.

# వణికిస్తున్న చలి

### -కమ్ముకొస్తున్న పొగ మంచు



జాతీయ రహదారి 161పై దట్టంగా కమ్ముకున్న పొగమంచు

**పుల్కల్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలను చలి వణికిస్తోంది. వాతావరణం ఒక్కసారిగా మారిపోయి చలి వీస్తుండటంతో ప్రజలు ఇండ్ల బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. పనుల కోసం వాహనాలపై బయటకు వెళ్లిన వాహన చోదకులకు రోడ్లపై పొగమంచు కమ్ముకోవడంతో దారి కానరాక ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్నారు. తెల్లవారు జాము నుంచి ఉదయం 9 గంటల వరకు పొగమంచు వీడిపోవడం లేదు. మరో మూడు రోజులు చలి తీవ్రత సాధారణ స్థితికి చేరుకోవచ్చని వాతావరణ శాఖ పేర్కొంటోంది. ఉష్ణోగ్రత సాధారణం కంటే ఒక డిగ్రీ వరకు తక్కువ నమోదు అయినట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో చలి తీవ్రత అధికాంగా ఉంటోందని, ఇండ్ల బయటకు వచ్చందుకు శ్వెటర్లు, టోపీలు ధరించి కాని బయటకు వచ్చే పరిస్థితి లేదని ప్రజలు పేర్కొంటున్నారు. చలిని దృష్టిలో పెట్టుకుని రోడ్డ వెంట రగ్గులు, స్వెటర్లు అమ్మే దుకాణాలు తాత్కాలికంగా వెలిసాయి. జాతీయ రహదారులు, ప్రధాన రహదారులపై వాహన చోదకులు పడుతున్న అవస్థలు అన్ని ఇన్ని కావు. ప్రజలు తప్పనిసరై ఇండ్ల బయటకు వస్తే తగు జాగ్రత్తలు తీసుకుని రావాలని వైద్యులు పేర్కొంటున్నారు.

## గజ్వేల్‌లో ఆటో డ్రైవర్ల నిరసన ర్యాలీ



గజ్వేల్‌లో నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు

**గజ్వేల్, డిసెంబర్ 29 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల పొట్టగొడుతుందని గజ్వేల్ నియోజకవర్గ ఆటో డ్రైవర్ల సంఘం నేతలు ప్రభుత్వాన్ని విమర్శించారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల నుండి భారీగా ఆటోలు తీసుకువచ్చి ఐఓసి పక్కన గల మైదానం నుండి ప్రజ్ఞాపూర్ చౌరస్తా వరకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన పది రోజుల్లోనే రాష్ట్రంలో ఆటో డ్రైవర్ల కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. గతంలో ఆటో డ్రైవర్లు సుమారు రోజుకు రూ.వెయ్యి నుండి రూ.1500 సంపాదించేవారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం వల్ల ఆటోల్లో మహిళలు ప్రయాణించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహాలక్ష్మి పథకాన్ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఆటో డ్రైవర్‌కు నెలకు రూ.15వేల చొప్పున ఇవ్వాలని, దాంతో పాటు ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ఆటో డ్రైవర్లను ఆర్టీసీలో డ్రైవర్‌గా లేదా హెల్పర్‌గా తీసుకోవాలన్నారు. ఆటోల సేవలను ప్రభుత్వ సంస్థలో వినియోగించుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో రైతులు ఆత్మహత్య చేసుకోవడం విన్నామని ఇప్పుడు ఆటో డ్రైవర్లు రోడ్డున పడి ఆత్మహత్య చేసుకునే సమయం ఆసన్నమైందని, ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఆటో డ్రైవర్లకు సైతం ప్రభుత్వం అండగా ఉండి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిచో పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని అనుకున్నాం కానీ ప్రభుత్వంలోనే మొదటగా ఆటో డ్రైవర్ల మీద ఇంత కక్ష పూరితమైన చర్యలు తీసుకువస్తారని ఏనాడూ అనుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మార్పు వస్తుందనుకున్నాం కానీ ఇలాంటి రోజులు వస్తాయని గమనించలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆటో డ్రైవర్లపై సానుకూలంగా స్పందించి వెంటనే తమ డిమాండ్ల నెరవేర్చాలని కోరారు

## వైజ్ఞానిక లోగోను ఆవిష్కరించిన మంత్రి



డిస్టిక్ లెవల్ రాష్ట్రీయ బాల్ వైజ్ఞానిక్ లోగోను ఆవిష్కరిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సైన్స్ ఆండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో 08-జనవరి-2024 నుంచి 10 జనవరి వరకు సంగారెడ్డిలో నిర్వహించనున్న డిస్టిక్ట్ లేబర్ రాష్ట్రీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శని 2023-24 పై రూపొందించిన వాల పోస్టర్‌ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పదం పెంపొందిచడం కొరకు ప్రయోగాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సైంటిక్ టెంపర్‌ను వెలికి తీసేందుకు సంగారెడ్డి పట్టణంలో సైన్స్ సెమినార్లు, సైన్స్ కాంగ్రెస్ వంటి ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. డిస్టిక్ట్ లెవల్ రాష్ట్రీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శనిలో థ్యాంక్స్ అండ టెక్నాలజి ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆరోగ్యం, లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్, వ్యవసాయం, కమ్యూనికేషన్ ఆండ్ ట్రాన్స్ పోర్ట్ కంప్యూటేషనల్ థింకింగ్ లాంటి అంశాలపై 3 రోజుల రోజుల పాటు జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ఉ నిర్వహిస్తునందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహను నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్ వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి విజయకుమార్, కమ్యూనిటీ మోబలైజేషన్ అధికారి వెంకటేశం, సైన్స్ అధ్యాపకులు, మదన్‌గోపాల్‌లు పాల్గొన్నారు. .

## ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే డా॥కవ్వంపల్లి సత్యనారాయణ గ్రామానికి మొదటి సారి విచ్చేయడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెప్యాల శ్రీనివాస్‌గౌడ్ అధ్వర్యంలో పార్టీ నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గజమాల వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్వహణ లోపం-భక్తులకు శాపం

### -తిరగని ఫ్యాన్లు-వేలాడే లైట్లు
### -అద్దె బారెడు-సౌకర్యాలు మూరెడు
### -చోద్యం చూస్తున్న అధికారులు, పాలక మండలి



ఏడుపాయల్లో సక్కుబాయి సత్రం దృశ్యం





ఏడుపాయల్లో సక్కుబాయి సత్రంలో విరిగిన తలుపులు



ఏడుపాయల్లో నాచు పట్టిన మరుగుదొడ్ల దృశ్యం

**పాపన్నపేట, డిసెంబరు 29, ప్రభాతవార్త:** భక్తులు తమ మొక్కు బడిలో భాగంగా ఆలయానికి నిర్మించి ఇచ్చిన విడది భవనాల నిర్వాహణలో అధికారులు అలసత్వం వహిస్తున్నారు. ఆలయానికి అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు దాతలు నిర్మించిన సత్రాలలో బస చేసేందుకు పాట్లు పాడాల్సి వస్తోంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే...మండలంలోని ఏడుపాయల వనదుర్గా భవాని మాతను దర్శించుకునేందుకు తెలంగాణతో పాటు పరిసర రాష్ట్రాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తూ ఉంటారు. సదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు అమ్మవారిని దర్శించుకుని అదే రోజు తమ స్వగ్రామాలకు వెళ్లే పరిస్థితి ఉండదు. ఆలయ ఆవరణలో దాతలు నిర్మించిన సత్రాలలో భక్తులు రాత్రికి బస చేయాల్సి వస్తుంది. సత్రాల్లో కనీస సౌకర్యాలు కరువవడంతో భక్తులు పాట్లు పాడాల్సి వస్తోంది. ఆలయానికి నిత్య వేలాధిగా భక్తుల వస్తూ ఉన్నా 53 షెడ్డు మాత్రమే ఉండటంతో భక్తులకు అవి సరిపోకపోవడంతో ఆరు బయటే ఉండాల్సి దుస్థితి నెలకొంది. ఆలయ ఆవరణలో ఉన్న సత్రాలను సైతం అధికారులు సక్రమంగా ఉంచలేకపోతున్నారు. కనీస సౌకర్యాలు లేకపోయినా భక్తుల నుంచి అధికారులు ముక్కు పిండి అద్దెలు వసూలు చేస్తున్నారు. సౌకర్యాలు లేని సత్రాలకు సైతం భక్తుల నుంచి 6వందల నుంచి 3వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. భక్తుల నుంచి సత్రాలకు అద్దె వసూలు చేస్తున్నా సౌకర్యాలు కల్పించకపోవడం విస్మయాన్ని కల్గిస్తోంది. సత్రాల్లోని గదులకు తలుపులు ఊడిపోవడం, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటం, వంట గదులు చెత్తాచెదారంగా ఉంటున్నా ఆలయ కమిటి బాద్యులు, అధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తు న్నారన్న ఆరోపణలు ఉన్నాయి. సత్రాలు శుభ్రంగా ఉంచకపవడమే కాకుండా సత్రంలో మంచాలు లేకపోవడం, ఉన్నా విరగిపోయి ఉండటం, కరెంటు ఉన్నా ఫ్యాన్లు తిరిగాడకుండా ఉండటం, కుర్చీలు, కార్పెట్లు లేని దుస్థితి నెలకొంది. అమ్మవారి దర్శనానికి సదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించాల్సిన అవస రం ఆలయ కమిటి బాధ్యులకు, ఆలయ అధికారులకు ఉందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలదే. సత్రాల్లో కానరాని సౌకర్యాల విషయమై ప్రభాతవార్త ఇఓ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకుపోగా ఆలయ పరిసర ప్రాంతాలతో పాటు అంతర్గత రోడ్డు, సత్రాలు శుభ్రం చేయడానికి సరైన సపాయి సబ్బంది లేకపోవడంతోనే సమస్య ఉత్పన్నం అవుతోందని వివరించారు. 54 సత్రాలు శుభ్రం చేయడంతో పాటు ఆలయ పరిసర ప్రాంతాలు అంతర్గత రోడ్లు శుభ్రపరిచే వరకే సమయం సరిపోవడం లేదని, అధనంగా సఫాయి సిబ్బంది ఏర్పాటు చేసేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతామన్నారు. సఫాయి సిబ్బంది పూర్తి స్థాయిలో ఉంటే పరిసరాలతో పాటు సత్రాలు పరిశుభ్రంగా ఉండే అవకాశాలు ఉంటాయని ఈఓ మోహన్‌రెడ్డి వివరణ ఇచ్చారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని కిష్టాసాగర్ గ్రామంలో శ్రీనివాస్(45) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసు, గ్రామస్తులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అదే గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఉదయం తన పంట పొలం వద్ద వ్యవసాయ పనుల నిమిత్తం ఒడ్డు చెక్కుతుండగా పక్కన మరో రైతు అడవి పందుల కోసం చేనుకు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ వైరు శ్రీనివాస్‌కు తగలడంతో అక్క డికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడిని గమనించిన అతడి భార్య కేకలు వేయడంతో కాపాడడానికి వచ్చిన అదే గ్రామానికి చెందిన మహేష్ అనే వ్యక్తికి సైతం విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయారని వెంటనే విద్యుత్ వైర్ తొలిగించడంతో ప్రాణాపాయస్థి తినుంచి కాపాడినట్లు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా పాలన కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



హౌజింగ్ బోర్డు ప్రజా పాలన సదస్సును పరిశీలిస్తున్న కలెక్టర్ శరత్

**జహీరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** పట్టణంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన వార్డు సభలను శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పరిశీలించారు. శుక్రవారం పట్టణంలోని హౌజింగ్ బోర్డు, శాంతినగర్‌లో ఏర్పాటు చేసిన సభలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు, ప్రజలకు పలు సూచనలు చేశారు. ఆర్‌డిఓ వెంకారెడ్డి, మున్సిపల్ కమిషనర్ డి సుభాష్‌రావులను సభల నిర్వాహణ తీరును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జనవరి 6వ తారీఖు వరకు ప్రజల తమ దరఖాస్తులను అందచేయవచ్చన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో విద్యార్థులు విద్యను అభ్యసించాలి

**-డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్‌రెడ్డి**



సంగారెడ్డిలో అంబేద్కర్ జీవితంపై నాటకాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 29, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రి జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమి నేతృత్వంలో కళారూపం సంఘం శరణం గచ్చామి నాటక ప్రదర్శనను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్‌రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ కళారూక ప్రదర్శన చూడముచ్చటగా జరిగిందన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్, న్యాయవాది రామారావులు మాట్లాడుతూ అంబేద్కర్ పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సూపరిండెంట్ శంకర్, జమారుద్దిన్, ఎఎస్‌డబ్లుఒ శంకర్, హెచ్‌డబ్లుఒ మహేశ్వర్,రమేష్, రవి క్రిష్ణ, నాగేశ్వరరావు, కిరణ్, పిఎన్‌ఎం నాయకులు నాగభూషణం, దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), డిసెంబర్ 29, ప్రభాతవార్త:** అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలో చిట్టాపూర్ గ్రామానికి చెందిన ఆగం బుదవ్వ అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందింది. ఇట్టి విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ పోతనక రాజయ్య నిరుపేద కుటుంబమైన బుదవ్వ అంత్యక్రియలు రూ.9వేలు ఆర్థిక సహాయం అందించారు. వీరి వెంట ఎలగారి దుర్గయ్య గౌడ్, సర్వేగారి నర్సింహ గౌడ్, ఇరుకోటి పర్శరాములు గౌడ్, ఎలగారి స్వామి గౌడ్, ఇరుకోటి సంతోష్ గౌడ్, దుబ్బాక భాస్కర్ గౌడ్, దుంపెటి లింగం, ఆగం నర్సింహ గౌడ్, తదితరులు ఉన్నారు.

## హుస్నాబాద్‌లో అక్షింతల ఎదుర్కోలు శోభాయాత్ర



శ్రీరామ జన్మభూమి అక్షింతల ఎదుర్కోలు శోభాయాత్ర దృశ్యం

**హుస్నాబాద్, డిసెంబరు29, ప్రభాతవార్త**

శ్రీరామ జన్మభూమి అయోధ్య నందు పూజింపబడిన అక్షింతలు శోభాయాత్ర కార్యక్రమాన్ని శుక్రవారం రోజున పట్టణ కేంద్రంలో శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో వైబవంగా నిర్వహించారు. ఈ యాత్ర హుస్నాబాద్‌లోని గోదాం గడ్డలోని హనుమాన్ దేవాలయం నుండి ,మార్కండేయ దేవాలయం వరకు ప్రీరామ ఉత్సవ మూర్తిని,శ్రీరామ అక్షంతలను ఊరేగింపుగా తీసుకెల్లారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై కోలాటం ఆటలు,పాటలతో అలరించారు.జైశ్రీరామ్ అంటూ నినదిస్తూ ఊరేగింపుగా తరలివెళ్లారు. ఈ యాత్రలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న పాల్గొని శ్రీరామమూర్తిని తీసుకెళ్లే పల్లకిని భుజాలపై మోసారు. వచ్చే ఏడాది జనవరి 1నుండి 15వరకు ప్రతి ఇంటికి శ్రీరామ స్పర్శ అక్షింతలతో పాటు అయోధ్య రామమందిర చిత్రం,ఆహ్వానపత్రం వితరణ కార్యక్రమం చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డి,లక్కిరెడ్డి తిరుమల,స్వరూప, కోమటి సత్యనారాయణ,హేమలత,అరుణ,కవిత,దొడ్డి శ్రీనివాస్,బత్తుల శంకర్‌బాబు,గొల్లపల్లి వీరాచారి,ఆకోజు అరుణ్‌తో పాల్గొన్నారు.

## వెంకటేశ్వరపల్లిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**కోహెడ, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు వాటి ప్రయోజనాలు ప్రజలకు తెలియజేయడానికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రారంభించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర మండల పరిధిలోని బస్వాపూర్‌లో ఈనెల 27న ప్రారంభమై పోరెడ్డిపల్లి, అరెపల్లి, నాగసముద్రాల, బత్తులవానిపల్లిలో పూర్తి చేసుకొని శుక్రవారం పెద్దసముద్రాల, వెంకటేశ్వరపల్లి గ్రామానికి చేరుకుంది. వెంకటేశ్వరపల్లిలో నిర్వహించిన వికసిత్ భారత్ కార్యక్రమంలో సర్పంచ్ తోట భాగ్యలక్ష్మి అంజనేయులు, ఎంపిటిసి ఖమ్మంపల్లి స్వరూపవెంకటేశం, పంచాయతీ కార్యదర్శి నరేష్, వార్డు సభ్యులు కంది శ్రీనివాస్‌రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు. వికసిత్ భారత్ కార్యక్రమ నోడల్ అధికారి ఎస్‌బిఐ మేనేజర్ వెంకటరెడ్డి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి 2024 క్యాలెండర్, బుక్‌లెట్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య, బ్యాంక్, గ్రామ పంచాయతీ సిబ్బంది, అశా కార్యకర్తలు వెంకటేశ్వర్లు, అనుష, రేణ, ఎలాషా, సునీత, ప్రకాష్, మౌనిక, అంజనేయులు, ఖమ్మం వెంకటేశం, జగ్గారెడ్డి, లక్ష్మారెడ్డి, సంపత్, పిడిశెట్టి తార, అంజలి, వసంత, జ్యోతి, పుష్ప,లావణ్య, కారోబార్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో మాట్లాడుతున్న దృశ్యం



ప్రజా పాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ



దరఖాస్తులను పరిశీలిస్తున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ భాస్కర శర్మ



దరఖాస్తులు స్వీకరిస్తున్న కాంగ్రెస్ నాయకులు



చిన్నకోడూరు మండలంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు



ప్రజా పాలనలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి



ప్రజా పాలన కేంద్రంలో దరఖాస్తులను పరిశీలిస్తున్న నోడల్ ఆఫీసర్



దరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం

# ఆరు గ్యారంటీలు పేదలకు కొండంత అండ

**బెజ్జంకి మండలంలో..**

**బెజ్జంకి, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను చేరవేసేందుకే ప్రజా పాలన కార్య క్రమాన్ని ప్రారంభించామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. గత 10 యేండ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు కేవలం వారి నాయకులకు, కార్యకర్తలకు మాత్రమే అనే రీతిలో పాలన సాగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన అరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతుందన్నారు. కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు, అంగన్‌వాడీ సిబ్బంది, అశా కార్యకర్తలు వీరభద్రయ్య, రాఘవేందర్‌రెడ్డి, సీతలక్ష్మీ, దమ్మని రాము,తిరుపతి, కొమిరే మల్లేశం, ముక్కిస రత్నాకర్‌రెడ్డి, ఒగ్గు దామోదర్, శ్రీనివాస్‌గౌడ్, పోచయ్య, రవి, వెంకటేశ్వరావు, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అక్బర్‌పేటభూంపల్లి మండలంలో..**

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), డిసెంబర్ 29, ప్రభాతవార్త:** ఆరు గ్యారెంటీలు పేదలకు కొండత అండగా నిలిచాయని అక్బర్‌పేటభూంపల్లి మండల పార్టీ ఉపాధ్యాక్షుడు గజబీంకర్ అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామిగౌడ్ లు అన్నారు. అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలోని పోతారెడ్డిపేట, రామేశ్వరంపల్లి గ్రామాల్లో ప్రజా పాలనలో భాగంగా ఆరు గ్యారంటీల దరఖాస్తులను ఆధికారులు శుక్రవారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జున రెడ్డి, తహాశీల్దార్ జయంత్, ఎస్ఐ భువనేశ్వర్ రావు, విద్యుత్ అధికారి కనకయ్య, మజీ సర్పంచ్ పూజారి నారాయణ, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు పల్లె అనిల్, బెస్త రమేష్, పంచాయతీ కార్యదర్శులు హరికృష్ణ, రఘురామకృష్ణ, నాయకులు బాల్‌నర్సు, లక్ష్మణ్ గౌడ్, భూమలింగం, దేవానందం, ప్రశాంత్, నాగులు, దుబ్బారాజం, కొండల్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**దుబ్బాక మండలంలో..**

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలనను గ్రామంలోని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్ కండ్లకొయ్య పర్శరాములు తెలిపారు. శుక్రవారం దుబ్బాక మండల పరిధిలో పద్మనాభునిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కండ్లకొయ్య పర్శరాములు ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రామన్ని ఏర్పాటు చెయ్యగా గ్రామంలో అనేక మంది ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భాస్కర శర్మ, ఎపియం దాకయ్య, ఏపిఓ శాంసుందర్ రెడ్డి, ఏఓ ప్రవీణ్ కుమార్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

**అక్కన్నపేట మండలంలో**

**అక్కన్నపేట,డిసెంబరు29,ప్రభాతవార్త :** ప్రజాపాలన కార్యక్రమానికి అక్కన్నపేట మండల వ్యాప్తంగా భారీ స్పందన వస్తోందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని గుబ్బడి,జనగామ, చౌటపల్లి,అంతకపేట గ్రామలలో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సింగిల్‌విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య హాజరయ్యారు. కాంగ్రెస్ గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,ఇచ్చిన మాట మేరకు ప్రతీ హామీని అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాండ్రాల దామోదర్,బండి కుమార్,బద్దం రాజిరెడ్డి,జైపాల్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

**సిద్దిపేట నియోజకవర్గంలో..**

**చిన్నకోడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా రెండో రోజు శుక్రవారం మండల పరిధిలోని రంగాయిపల్లి, గంగాపూర్, సికింద్లాపూర్, మల్లారం గ్రామాలలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. రంగాయిపల్లిలో 51, గంగాపూర్‌లో 122, సికింద్లాపూర్‌లో 93, మల్లారంలో 91 మొత్తం 357 దరఖాస్తులను ప్రజల నుంచి అధికారులు స్వీకరించారు.

**సిద్దిపేట అర్బన్ మండలంలో**

అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి, బొగ్గులోనిబండలో ప్రజా పాలనలో భాగంగా అభయహస్తం దరఖాస్తుల స్వీకరించారు. గ్రామ పంచాయతీల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమ్మిరెడ్డి, కనకరాజు, చింతల శ్రీనివాస్,సంతోష్, మాధవీలత, చంద్రం, మహాలక్ష్మీ, బైరి నాగరాజు, చింతల కుమార్, జెపి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**సిద్దిపేట పట్టణంలో**

సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం కింద ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్, అంగన్‌వాడీ టీచర్ వనిత, అర్‌పి లావణ్య, వార్డు ఆఫీసర్ రవి, వార్డు నాయకులు దయాకర్, అత్తెల్లి కృష్ణ, మున్సిపల్ సిబ్బంది, అశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**తొగుట మండలంలో..**

**తొగుట, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** ప్రజా పాలనతోనే అరు గ్యారెంటీలు అమలు జరుగుతాయని అరు గ్యారెంటీల పథకాలు ప్రజలకు అందేలా చూడాలని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తొగుట మండల కేంద్రంతో పాటు వెంకట్రావుపేట, పెద్దమాసాన్‌పల్లి గ్రామాల్లో ప్రజల నుంచి అభయహస్తం కింద దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు గాంధారి లతనరేందర్‌రెడ్డి, కంకణాల నర్సింలు, వరలక్ష్మి స్వామి, సుమలత కనకయ్య,రాజిరెడ్డి, అక్కం స్వామి, రేపాక తిరుపతి, భూపాల్‌రెడ్డి, మహిపాల్ రెడ్డి, అనిల్, సంతోష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

**గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో..**

**గజ్వేల్, డిసెంబర్ 29 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కేంద్రాలను శుక్రవారం ఉమ్మడి మెదక్ జిల్లా నోడల్ ఆఫీసర్ సంగీత సత్యనారాయణ అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన కేంద్రాలకు వచ్చే ప్రజలకు దరఖాస్తు ఫారాలు అందజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

**హుస్నాబాద్ పట్టణంలో**

**హుస్నాబాద్,డిసెంబరు29,ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలోని 3,4,16,17వ వార్డుల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్,వైస్ చైర్మెన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డి,కౌన్సిలర్లు కోమటి స్వర్ణలత,జనగామ రత్నమాల,వల్లపు రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి బలమైన ఉద్యమాలు చేస్తాం

**-సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కే.భూపాల్**



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** దేశంలో మతోన్మాద శక్తులను ఓడించేందుకు వామపక్ష ప్రజాతంత్ర లౌకిక సామాజిక శక్తులు ఐక్యం కావాలని..మతోన్మాదులను ఓడించడం ద్వారానే రాజ్యాంగం , లౌకిక వాదానికి రక్షణ ఉంటుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కే.భూపాల్ అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన సీపీఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిపక్షంలో సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడమే ఏకైక మార్గమని పిలుపునిచ్చారు. దేశంలో మతోన్మాద శక్తులు ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీస్తూ కులం, మతాల పేరుతో చిచ్చు పెడుతున్నారని దీంతో దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలు సామాజిక శక్తులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రజలకు అండగా ఉన్నటువంటి రాజ్యాంగంపై దాడి చేయడం ద్వారా ప్రజల హక్కులను హరించి వేస్తున్నారని ఇలాంటి విధానాలను రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఓడించడం ద్వారా ప్రజల హక్కులు కాపాడబడతాయని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేసి కార్మిక హక్కులను పూర్తిగా కాలరాస్తున్నారని మండిపడ్డారు. దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని వాపోయారు. ఎర్ర జెండా పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని రానున్న రోజుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అముదాల మల్లారెడ్డి, రాళ్లబండి శశిధర్, ఎల్లయ్య, సత్తిరెడ్డి, భాస్కర్, వెంకటమావో, రవికుమార్, కృష్ణారెడ్డి, బాలనర్సయ్య, అరుణ్‌కుమార్, ప్రశాంత్, తాడూరి రవీందర్, నాగరాజు, శిరీష, తిరుపతిరెడ్డి, శోభ, ఇస్తారి, బాల కిషన్, కనకాచారి, అరవింద్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుకఫిల్టర్లపై అధికారుల ఉక్కుపాదం

**-10ఫిల్టర్ల ధ్వంసం,నాలుగు లారీలు.30ట్రిప్పుల ఇసుక సీజ్**



పాల్గొన్న పోలీసు,రెవెన్యూ అధికారులు

**సంగారెడ్డి మున్సిపాలిటి డిసెంబరు 29: ప్రభాతవార్త:** సంగారెడ్డి నియోజకవర్గం పరిధిలోని ఇస్మాయిల్‌ఖాన్‌పేట,బ్యాతోల్ గ్రామాలలో అక్రమంగా నిర్వహిస్తున్న అక్రమ ఇసుక ఫిల్లర్లపై సంగారెడ్డి పోలీసులు ఉక్కుపాదం మోపారు. పోలీసు,రెవెన్యూశాఖలకు చెందిన అధికారుల బృందాలు శుక్రవారం ముకుమ్మడిగా దాడులు నిర్వహించారు. రెండు గ్రామాల పరిధిలో అక్రమంగా నిర్వహిస్తున్న పది ఇసుక ఫిల్టర్లను జెసిబిలతో ధ్వంసం చేశారు. 30 ట్రాక్టర్ల ఇసుకను స్వాధీనం చేసుకోవడంతో పాటు, నాలుగు లారీలను ఆదుపులోనికి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నక్కవాగు సమీపంలోని వాగులో ఇసుకను ఫిల్టర్ చేస్తూన్నారని, ఫీల్లర్ చేయడానికి వాగులోని నీటిఉపయోగిస్తున్నారని అధికారులు తెలిపారు. ఇసుక ఫీల్లర్ చేయడానికి ఉపయోగించిన జాలీలను, మెటర్లను,నీటిపైపులను ధ్వంసం చేసినట్లు పోలీసులు తెలిపారు. అక్రమ ఇసుక రవాణచేసినా, ఇసుకఫీల్లర్ చేసిన శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. చట్టవ్యతిరేక కర్యాకలాపాలకు పాల్పడేవారి వివరాలు అందించాలని పోలీసులు ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చేవారిపేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు. దాడులలో సంగారెడ్డి,కంది తహసిల్దార్‌లతో పాటు,సంగారెడ్డి రూరల్ సిఐ సుధీర్‌కుమార్ ,ఎస్.ఐ. రాజేష్ నాయక్,కొండాపూర్ ఎస్.ఐ.వినయ్. సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన బందోబస్తు

**-సిద్దిపేట అడిషనల్ డీసీపీ శ్రీనివాసరావు**



దేవాలయ పరసరా ప్రాంతాలను పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

**కొమురవెల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం జనవరి 7న నిర్వహిస్తుండడంతో శుక్రవారం సిద్దిపేట అడిషనల్ డీసీపీ అడ్మిన్ అందె శ్రీనివాస్‌రావు, హుస్నాబాద్ ఏసీపీ సతీష్‌లతో కలిసి కళ్యాణ జరుగు తోట బావి, విఐపి పార్కింగ్,జనరల్ పార్కింగ్,పార్కింగ్ ప్రదేశాలతో పాటు శీఘ్ర దర్శనం, వీఐపీ దర్శనం, సాధారణ దర్శన ప్రదేశాలు టెంపుల్ అవరణను పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ అందె శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వివిధ శాఖల అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పార్కింగ్ ప్రదేశాలు, వీఐపీ దర్శనాలపై పోలీసు అధికారులకు తగు సూచనలు చేసినట్లు వివరించారు. టెంపుల్ అవరణ, కళ్యాణోత్సవం జరుగు తోటబావి సమీపంలో అదనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. దేవుని కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అయన వెంట చేర్యాల సీఐ సత్యనారాయణరెడి , సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ ప్రసన్న కుమార్, సీఐ రామకృష్ణ,తిరుపతి, ఎస్ఐ నాగరాజు తదితరులు ఉన్నారు.

## పదేండ్ల పాలనలో ఒక్క రేషన్‌కార్డు ఇవ్వని బిఆర్ఎస్

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి**



విలేకరులతో మాట్లాడుతున్న తూంకుంట నర్సారెడ్డి

**గజ్వేల్, డిసెంబర్ 29 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటీలను ప్రవేశపెట్టిందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేద ప్రజలను ఎన్నడూ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పది రోజుల పాలనలోనే ఆరు గ్యారంటీల ఆమలు కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక దరఖాస్తు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అర్హులైన వారందరూ తమకు కావాల్సిన ఆరు గ్యారంటీలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆయన వెంట పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, మనోహరాబాద్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, గజ్వేల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, క్యాసారం బాబా, మల్లారెడ్డి, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నేత నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

## అద్దె బస్సు ఓనర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**హుస్నాబాద్,డిసెంబరు29,ప్రభాతవార్త**

అద్దె బస్సు ఓనర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని హుస్నాబాద్ అద్దె బసుల ఓనర్స్ అసోసియోషన్ అధ్యక్షులు అడ్డకుంట మొగిలి అన్నారు. ఈ విషయంతో పాటు వారు ఎదుర్కొంటున్న సమస్యలు,తమ డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని శుక్రవారం హుస్నాబాద్ డిపో మేనేజరు వెంకటేశ్వర్లుకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుండడంతో ప్రయాణికులు చేతెత్తిన చోట బస్సుల ఆపడం,కెపాసికిటి మించిన ప్రయాణికులు బస్సుల్లో ప్రయాణిస్తుండడంతో టైర్లు పంచర్ కావడంతో పాటు కెఎంపిఎల్ కోల్పోతున్నామని,ఇంకొన్ని బస్సులైతే పాడైపోతుండడంతో తాము నష్టపోతున్నామన్నారు. కావున తమను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందించిన వారిలో సంఘం ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి,కోశాధికారి దొడ్ల అనిల్‌రెడ్డితో పాటు పాల్గొన్నారు.



డిపో మేనేజరుకు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

## ప్రజల అవసరాలు తీర్చేందుకే ఆరు గ్యారంటీలు

**-ఎంపిపి మంజుల, జడ్పీటిసి మేఘమాల**



కొనపూర్ ప్రజా పాలన సభలో ధరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**కొల్చారం, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ప్రజల అవసరాలను గుర్తించి 6 గ్యారంటీ పథకాలను ప్రభుత్వం త్వరగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని ఎంపిపి అధ్యక్షులు కొరబోఉయిన మంజుల కాశీఅథ్, జడ్పీటిసి సభ్య లు ముత్యం గారి మేఘమాల సంతోష్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని కొనపూర్, ఏటిగడ్డ మందపూర్ కిష్టపూర్, కొంగోడ్ గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహించారు ఆయా గ్రామ సభల్లో ప్రజలు అందచేసిన ధర ఖాస్తులను అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు తీరున గారి గోదావరి, వెంకటరామణ, కుకునూరు మంజుల సత్యనారాయణ గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, కన్నారం రమేష్, ఎంఈఓ నీలకంఠం, ఎంపిఓ నర్సింలు, ఏపియం దైవ సుశీల, ఏపిఓ మైపాల్‌రెడ్డి, ఏఓ శ్వేత కుమారి, కిష్టాపూర్ పంచాయితీ కార్యదర్శి మమత, అంగన్‌వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, బిఆర్ఎస్ నాయకులు ముత్యంగారు సంతోష్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

**పరిశ్రమలో మార్గదర్శకంగా నిలవడమే లక్ష్యం**

శామిర్‌పేట డిసెంబరు29,ప్రభాతవార్త : కెల్జాయ్ వోల్కానిక్ వాటర్‌లో మెజారిటీ వాటాను తీసుకుంటున్నట్లు క్లియర్ ప్రీమియం వాటర్ సగర్వంగా ప్రకటించింది. అగ్ని పర్వాతాల బుగ్గల నుంచి సేకరించిన విలక్షణ సహజ ఖనిజ జలాలకు కెల్జాయ్ వోల్కానిక్ వాటర్ ప్రసిద్ది చెందింది. ఈ కొనుగోలు క్లియర్ ప్రీమియ వాటర్‌కు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఎందుకంటే ఇది తన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను విస్తరించడానికి,బాటిల్డ్ వాటర్ పరిశ్రమలో ఆవిష్కరణకు మార్గదర్శకంగా నిలిచే దిశగా తన మార్గాన్ని ధైర్యంగా రూపొందిస్తున్నట్లు వెల్లడించింది.

## స్వాముల సన్నిదానం.. అభివృద్ధికి సోపానం



రంగాపూర్‌లో నిర్మిస్తున్న అయ్యప్పల సన్నిధాన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అయ్యప్ప స్వాములు

**నందిగామ డిసెంబరు29,ప్రభాతవార్త :** నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో ప్రశాంత వాతావరణంలో జిపి ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న అయ్యప్ప స్వాముల సన్నిదాన నిర్మాణం కోసం దాతలు,పారిశ్రామికవేత్తలు,ప్రజాప్రతినిధులు,రియల్ ఎస్టేట్ వ్యాపారులు,ఆద్యాత్మిక చింతన ఉన్న బడా నాయకులు సైతం ముందుకు వస్తున్నారు.భక్తిమార్గం ద్వారనే ముక్తి మార్గం లభిస్తుందని అచంచల భక్తి భావంతో తలపెట్టిన ఈమహా యజ్ఞానికి గ్రామస్తులు, ప్రజాప్రతినిధుల ,దాతల సహకారంతో మహాకార్యానికి గురు స్వాము లు జాకారం లక్ష్మణ్,నవపేట్ రాజశేఖర్ గౌడ్‌ల ఆధ్వర్యంలో ఆద్యాత్మిక కోవెల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.సన్నిదాన నిర్మాణం కోసం చాకలిధని గుట్ట తండా సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్, చకలిగుట్ట తండా కాంగ్రెస్ నాయకులు ఎం తులసి రామ్ చౌవాన్, యువ నాయకుడు ముడావత్ గబ్రు చౌవాన్‌లు తమవంతు సహాయం గా ఉడుత భక్తిని అందించి విరాళం అందజేశారు. సన్నిదానం నిర్మా ణం కోసం జె.శివశంకర్,టి.అరుణ్,అశోక్,తదితరులు నిత్యం విరాళాల సేకరణలో తలమునకలై దాతలను ఆశ్రయిస్తున్నారు.

## కంకర మిషన్లు ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దు



ఎంపిడివో వినతిపత్రం అందస్తున్న దృశ్యం

**యాచారం డిసెంబరు29,ప్రభాతవార్త :** గౌరెల్లిలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపిడివో విజయలక్ష్మికి మొండి గౌరెల్లి, యాచారం గ్రామాల మధ్యన గల 105, 106, 128,132,200 సర్వే నెంబర్లలో గుట్టలలో కొత్తగా కంకర మిషన్ ఏర్పాటు గురించి కొంతమంది వ్యాపారులు తహసీల్దార్ కార్యాలయం చుట్టు తిరిగుతున్నారని ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దని పలువురు కోరారు.ఇదే ప్రాంతంలో మా గ్రామ ఇష్ట దేవుడు లక్ష్మీ నర్సింహా దేవాలయం నిర్మించుకుంటున్నామని అదే విధంగా గుట్ట కింద ప్రాంతంలో ఎక్కువ మంది రైతులు ఆకుకూరలు,కూరగాయలు పండించుకొని జీవనోపాధి,పొందుతున్నారని కంకర మిషన్లు ఏర్పాటు చేసేనత పూర్తిగా నాశనం అయ్యే పరిస్థితి వస్తుందన్నారు.సర్వే నెంబరు19 అసైన్డ్ మెంట్ భూమిలో కొంతమంది వ్యాపారులు ఎంత వద్దన్నా వాళ్ల ప్రయత్నం మానుకోవటం లేదని అడ్డోచ్చిని రైతల మీద గ్రామస్తులు మీద కేసులు పెడుతున్నారని దీనికి అనుమతులు రద్దు చేయాలని ఇంకొంతమంది వ్యాపారులు మొండి గౌరెల్లి రెవెన్యూ సర్వే నెంబరు19లో బొక్కల కంపెనీ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారని దానికి కూడా అపాలని ఉప సర్పంచ్ మేకల యాదగిరిరెడ్డితో కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజాప్రతి నిధులు,గ్రామస్తులు కొలన్ బుచ్చిరెడ్డి,ఎలిమినేటి ప్రతాప్ రెడ్డి,కోలన్ మల్లారెడ్డి,తాండ్ర రవీందర్,కుంచరపు సందీప్ రెడ్డి,మరిపల్లి సోమశేఖర్,కుంచరపు ప్రవీణ్ గౌడ్,గుర్రం నర్సింహా రెడ్డి,గుర్రం రఘుమారెడ్డి,మరిపల్లి వెంకటయ్య,గుర్రం చెన్నరెడ్డి,మరిపల్లి ముత్యాలు,గుడాల వెంకటేష్, శెట్టిపల్లి శివకుమార్,శ్రీనివాస్ చారి,గోడుకొండ్ల ప్రవీణ్,రంజిత్‌రెడ్డి, కోమిటి శివ,తదితరులు పాల్గొన్నారు.

## జీవో 317ను తొలగించాలి



స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

**యాచారం డిసెంబరు29,ప్రభాతవార్త :** జీవో నెంబ317ని తొలిగించి ఉపాధ్యాయ బాధితుల సమస్యలను పరిష్కరించాలని స్థానికత సాధన సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉపాధ్యాయులు కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందిస్తూ జీవోపై అవగాహన ఉందని తొందరలో ఈసమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.జీవో317 స్థానికత సాధన సమితి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్,శ్రీశైలం,ఆర్థిక కార్యదర్శి చక్రపాణి,అసోసియేట్ అధ్యక్షుడు అచ్చన మల్లేష్,సంఘ బాధ్యులు మల్లికార్జున్,లింగస్వామి,వెంకటేషన,వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 29,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుర్రంపల్లి గ్రామంలో శుక్రవారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగ జరుపుకున్నారు. ఈ బోనాల పండుగ కార్యక్రమంలో ఎంపిపి యాదమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆమె ప్రత్యేక పూజలు చేశారు. మండల ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె అమ్మరిని వేడుకున్నారు. వర్షాలు సకాలంలో కురిసి రైతులు సుఖంగ ఉండాలని వేడుకున్నారు. పంటులు బాగ పండి రైతులు ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ప్రజలందరిపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని వేడుకున్నారు. అనంతరం అమ్మవారికి పట్టుచీర సమర్పించి బీయ్యం పోశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బచ్చయ్య, మాజి ఉప సర్పంచ్ గోపాల్‌రెడ్డి, అన్‌వల్లి అంజనేయులు, ధస్తగిరి. మల్లయ్య, నర్సింహులు, సురేందర్‌రెడ్డి, రాజు, రాంచంద్రయ్య, సాయిలు, శివరాములు, శివయ్య, రజినికాంత్, రాంరెడ్డి, మహెష్, హారి. శ్రీను, పాండు, గడ్డమీది కన్న తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### రిసార్ట్‌లలో అనుమతులు లేకుండా ఈవెంట్స్ నిర్వహించొద్దు : సిఐ

**ధారూర్ డిసెంబరు29,ప్రభాతవార్త :** నిబంధనలు ఉల్లంఘించి న్యూ ఇయర్ వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని శుక్రశారం ఒక ప్రకటనలో సిఐ రామకృష్ణ,ఎస్ఐ సంతోష్ తెలిపారు. మండలంలో ఉన్న రిసార్ట్‌లలో అనుముతులు లేకుండా ఈవెంట్ నిర్వహించరాదన్నారు. న్యూఇయర్ రోజు మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు తప్పవని సిఐ,ఎస్సై హెచ్చరించారు.డిసెంబరు31 నుండి జనవరి 1 రాత్రి 1 గంటల వరకు మాత్రమే ఈవెంట్స్ అనుమతి ఉంటుందని తెలిపారు.న్యూ ఇయర్ వేడుకలపై మండల వ్యాప్తంగా మూడు టీమ్‌లుగా ఏర్పడి పోలీసులు నిఘా ఉంటుందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ప్రతి ఈవెంట్ దగ్గర సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈవెంట్ దగ్గర డిజె పెట్టితే 45 డెసిబల్స్ ఉండాలన్నారు.న్యూఇయర్ వేడుకల్లో ఎక్కడైనా డ్రగ్స్ సేవించిన,సప్లై చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



చెక్కుల పంపిణి కార్యక్రమంలో మాట్లాడుతున్న శాసనసభ్యుడు టి.రామ్‌మోహన్‌రెడ్డి



బస్వపూర్ గ్రామసభలో 'ప్రజా పాలన' దరఖాస్తులను అందజేస్తున్న సర్పంచ్ నర్సిములు, ఎంపీపీ ప్రభాకర్



గట్టేంపల్లిలో దరఖాస్తు స్వీకరిస్తున్న జానకి రెడ్డి

# రెండో రోజు ప్రజాపాలన కార్యక్రమం

## భారీగా దరఖాస్తుల వెల్లువ

**నందిగామ డిసెంబరు29,ప్రభాతవార్త :** మీ ఆశీస్సులతో మీ బిడ్డగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారు. మీ రుణం తీర్చుకునే టైం వచ్చింది.ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన వచ్చిదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం నందిగామ మండలంలోని చేగూరు గ్రామ పంచాయతీలో సర్పంచ్ మామిళ్ల సంతోష అధ్యక్షతన అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వచ్చే నెల6 వరకు ప్రజాపాలనలో భాగంగా గ్రామసభలలో ఆరు గ్యారంటీలు అమలుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే చౌల పల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజలు నచ్చే, మెచ్చే విధంగా పేదల ఇంటి వద్దకే నేరుగా ప్రభుత్వ ఫలాలు వచ్చాయని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లో ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపిపి ప్రియాంక,మాజీ జడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి,మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్,ఎంపిడివో బాల్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ అశోక్,మాజీ చైర్మన్ విట్టల్,మాజీ సర్పంచ్‌లు గురు రాజారావు,మన్నెమ్మ,ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రాపాల్ రెడ్డి,దేపల్లే కుమార్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేపల్లే శంకర్య గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నేత జండాగూడం సుదర్శన్ గౌడ్,నాయకులు పసుల బుచ్చయ్య,శ్రీశైలం,మంకాల శ్రీశైలం,మల్లపూర్ యాదయ్య, సిపిఎం నాయకులు నర్సింలు,రాజశేఖర్, సాములయ్య,సాలయ్య,మల్లేష్ పాల్గొన్నారు.

### బంట్వారంలో..

**బంట్వారం,డిసెంబర్ 29 (ప్రభాతవార్త) :** అర్హులకు సంక్షేమ పథకాలు పాదర్శకంగా అందించాలని ప్రభుత్వ గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని ఎంపీపీ ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బస్వసపూర్, యాచారం గ్రామాల్లో 'ప్రజా పాలన' గ్రామ సభలను నిర్వహించారు. అర్హులైన లబ్దిదారులు ధరఖాస్తును స్వీకరించారు. ప్రత్యేకాధికారి శ్రీని వాస్‌రావు, స్థానిక తహసీల్దార్ ప్రవీన్‌కుమార్, సుపరిం డెంట్ సుశీల్ కుమార్ షిండే, ఇతర అధికారులతో పాటు సర్పంచ్‌లు నర్సింహులు, బన్వంత్‌రెడ్డి, మండల కాం గ్రేస్ పార్టీ అద్యక్షుడు పీ వెంకటేశం పాల్గొన్నారు.

### ఆదిభట్లలో..

**ఆదిభట్ల డిసెంబరు29,ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మండలంలోని ఆదిభట్ల మున్సిపాలిటీలో జరిగిన ఆరు గ్యారంటీ పథకాల కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ గ్రామ గ్రామాన ప్రజాపాలన జరుగుతుంది.ఈ కార్యక్రమాన్ని ఆదిభట్ల మున్సిపాలిటీ సీనియర్ నాయకులు ఈసి శేఖర్ గౌడ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ అవకాశాన్ని వినియో గించుకోవా లని సూచించారు.

### జిల్లెడు చౌదరిగూడలో..

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 29,(ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగ నిర్వ హిస్తున్న ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరు తప్పని సరిగా ధరకాస్తు చేసుకోవాలని తహసీల్దారు విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వీరన్నపేట, గాలిగూడ, పద్మారం, ఎల్కగూడ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు.అనంతరం దరఖాస్తులను స్వీరించారు. ఎంపిడిఓ మహెష్‌బాబు, ఎంపిఓ విజయ్ కుమార్‌పాల్, ఏపిఎం రామస్వామి, ఏపిఓ ప్ర వల్లిక, సర్పంచ్‌లు లక్ష్మిసుధ, అరుణ, పాలమురు యా దయ్య, కుబ్రాబీ పాల్గొన్నారు.

### చౌడపూర్‌లో..

**చౌడపూర్ డిసెంబరు 29,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐదు గ్యారంటీ పథకాల అమలుకై అభయ హస్తం గ్యారంటీలను దరఖాస్తులు చేసుకోవాలని చౌడపూర్ మండల తహసీల్దార్ ప్రభులు తెలిపారు.శుక్రవారం మండల పరిధిలోని అడవి వెంకటాపూర్,బొర్ర హెమ్య తండా గ్రామపంచాయతీలో ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి ఉపేందర్ ,తహసీల్వార్ ప్రభులు ప్రారంభించారు. ఆర్ఐ లింగప్ప,కార్యదర్శులు లక్ష్మినారాయణ ,శివకుమార్,గ్రామస్తులు పాల్గొన్నారు.

### ధారూర్‌లో..

**ధారూర్ డిసెంబరు29,ప్రభాతవార్త :** ప్రజలకు చేరువగా పాలనను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా జడ్పి సీఈఓ జానకి రెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని గట్టేపల్లి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాని ప్రారంభించారు.ఎంపిడివో చెన్నారెడ్డి,వ్యవసాయ అధికారి ఝాన్సీ లక్ష్మీ,వేద శాఖల అధికారులు పాల్గొన్నారు.

### రాంపూర్‌లో ప్రజాపాలన ప్రారంభం

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు నేరుగా ప్రభుత్వం దృష్టికి వెళ్తుందని ఎంపిపి విజయ్ లక్ష్మీ అన్నారు.మండల పరిధిలోని రాంపూర్ తండాలో వైస్ ఎంపిపి విజయ్ నాయక్‌తో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బస్సప్ప,సర్పంచ్ పాండు,ఎంపిడివో చెన్నారెడ్డి,ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

### కుల్కచర్లలో..

**కుల్కచర్ల; డిసెంబరు29;ప్రభాతవార్త;** ఆడపడుచులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పరిగి శాసనసభ్యుడు టి.రామ్‌మోహన్‌రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి అన్నారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని రైతువేదిక కార్యాలయంలో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఆడపడుచులు భారం కారాదని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని కళ్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందజేస్తుందని తెలిపారు. సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాం రెడ్డి,ఎంపిపి సత్యమ్మ హరిశ్చందర్,మండల పార్టి అద్యక్షుడు బిఎస్ ఆంజనేయులు,బ్లాక్‌బి అద్యక్షుడు కర్రె భరత్‌కుమార్,ప్రదాన కార్యదర్శి గోపాల్‌నాయక్, సర్పంచల సంఘం మండల అద్యక్షుడు శంకర్‌నాయక్, బండ వెల్కిచర్ల బాల్‌రెడ్డి,అంతారం సర్పంచ్ కృష్ణయ్య,యువ నాయకుడు కుమ్మరి స్వామి,సీనియర్ నాయకుడు కనకం మొగులయ్య,మాజి సర్పంచ్,జోగు వెంకటయ్య పాల్గొన్నారు.



ఏడుపాయల వనదుర్గా మాతను దర్శించుకుంటున్న సర్పంచ్, నాయకులు

## ఏడుపాయల్లో మొక్కులు చెల్లించుకున్న సర్పంచ్

**కొల్చారం, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ఇటీవల ముగిసిన శాసన సభ ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గం నుంచి వాకిటి సునితా లక్ష్మీరెడ్డి విజయం సాధిస్తే ఏడుపాయల అమ్మవారిని దర్శించుకుని 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు కొడతానని మొక్కుకున్న మండల పరిధిలోని తుక్కాపూర్ సర్పంచ్ శివప్పగారి మాధవి శ్రీశైలం శుక్రవారం తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి 101 టెంకాలు కొట్టారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్తెమ్మ అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మల్లయ్య, రైతు సమ్వయ సమితి కో-ఆర్డినేటర్ అంబాజీరవు, మాజీ ఉప సర్పంచ్ నర్సింలు, రంగాంపేట సొసైటీ డైరెక్టర్ గంగయ్య, వార్డు సభ్యులు ఆరే రవీందర్, యాదగిరి, చంద్రయ్య, ఆరే దిగంబర్, చంద్రప్ప, హనమప్ప, వీరేందర్, నర్సింలు, ఆంజనేయులు, శేఖయ్య, లక్ష్మయ్య, సంగమేశ్వర్, లింగం,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్ కప్ విజేత జాన్స్ హైస్కూల్

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :**



విజేతలకు కప్ అందిస్తున్న దృశ్యం

ఇంటర్ స్కూల్ సిద్దిపేట జిల్లా ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్‌లో ఓవరాల్ ఛాంపియన్‌గా సిద్దిపేట పట్టణానికి చెందిన జాన్స్ పాఠశాల నిలించింది. 12 టీంలు పాల్గొన్న టోర్నిలో ఫైనల్‌లో అర్కిడ్స్ స్కూల్ పై ఎస్‌టి జాన్స్ స్కూల్ గెలుపొందింది. మూడో స్థానంలో అంబిటాస్ స్కూల్ నిలిచింది. విజేతలకు జిల్లా క్రీడాశాఖ అధికారి నాగేందర్ చేతుల మీదుగా శుక్రవారం కప్‌లు అందజేశారు. టోర్నీ విజయవంతం చేయడంలో ప్రధాన పాత్ర పోషించిన ఫుట్‌బాల్ కోచ్, జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధి అక్బర్ నవాబ్‌ను నాగేందర్ అభినందించారు.

## ప్రజా పాలనలో దరఖాస్తు ఇవ్వడానికి వచ్చి వ్యక్తి మృతి

**నర్సాపూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**

ప్రజాపాలన గ్రామసభకు దరఖాస్తు ఇవ్వడానికి వచ్చి ఒక వ్యక్తి అకస్మాత్తుగా కింద పడి మృతి చెందిన సంఘటన నర్సాపూర్ మండల పరిదిలోని కాగజ్ మద్దూర్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా వున్నాయి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీల పథకాలకు ప్రజాపాలన గ్రామసభకు కాగజ్ మద్దూర్ గ్రామానికి చెందిన కుసంగి లక్ష్మయ్య(60)వచ్చాడని తెలిపారు. ఈ క్రమంలో గ్రామ కార్యదర్శికి తన దరఖాస్తు ఇస్తున్న క్రమంలో ఒకన్కసారిగా కింద కుప్పకూలీ పడిపోయాడన్నారు. అక్కడే విధుల్లో ఉన్న ఇద్దరు ఏఎన్ఎం లు హుటాహుటిన వచ్చి కింద పడిపోయిన లక్ష్మయ్య ను పరీక్షించి గుండెపోటు వచ్చినట్లుంది వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్ళాని తెలుపడంతో వెంటనే ఆ గ్రామ సర్పంచ్ శివకుమార్ తదితరులు నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరిలించారు.

ఈమేరకు ప్రభుత్వాసు పత్రిలో డ్యూటీలో ఉన్న డాక్టర్ ప్రవీణ ఈసిజి తదితర పరీక్షలు చేసి కుసంగి లక్ష్మయ్య అప్పటికే మృతి చెందినట్లు తెలిపారన్నారు.తన చిన్నకుమారుడు సునీల్ ను పొలం వద్దకు పొమ్మని తాను ప్రజా పాలన గ్రామసభలో దరకాస్తు ఇచ్చివస్తానని చెప్పినట్లు తెలిపారు. ఇంతలోనే గుండె పోటుకు గురై లక్ష్మయ్య మృతి చెందినట్లు తెలిపారు. ఈవిషయమై ఎస్ఐ శివకుమార్ ను విచారించగా తమకు ఎటువంటి పిర్యాదు అందలేదని తెలిపారు. ప్రజా పాలన గ్రామ సభకు వచ్చి దరకాస్తు ఇస్తు గుండె పోటుకు గురై కుసంగి లక్ష్మయ్య అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల గ్రామంలోవిషాద చాయలు అలుముకున్నాయి.



ఈకెవైసి కోసం గ్యాస్ ఏజెన్సీ ఎదుట బారులు తీరిన ప్రజలు

## ఈకెవైసి కోసం గ్యాస్ ఏజెన్సీ ఎదుట బారులుతీరిన ప్రజలు

**నర్సాపూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం 500 వందలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రకటించడంతో ప్రజలు గ్యాస్ కనెక్షన్ ఈకెవైసి చేయించుకోవడం కోసం నర్సాపూర్‌లోని హెచ్‌పి గ్యాస్ కేంద్రం వద్ద బారుల తీరారు. ప్రభుత్వం అభయ హస్తం కింద ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేసెందకు గ్రామ సభలు నిర్వహించి దరకాస్తులు స్వీకరిస్తున్నారు.ఈ దరఖాస్తుల్లో 500 వందల గ్యాస్ సబ్సీడి కోసం గ్యాస్ కనెక్షన్ ను ఈ కెవైసి చేయాల్సి ఉంటుందని చెప్పడంతో గ్యాస్ ఎజెన్సి కేంద్రం వద్ద ఈ కెవైసి చేయించుకోవడానికి ప్రజలు బారులు తీరి క్యూలో నిల్చున్నారు.ఉదయం నుండి సాయంత్రం 6 గంటల వరకు క్యూలో నిలబడి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అంతేగాక గ్యాస్ ఎజెన్సీ కేంద్రంలో నెట్ సర్వర్ డౌన్ కావడంతో ఈ పరిస్థితి నెలకొనడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.గ్యాస్ ఎజెన్సిసిబ్బంది ప్రజలకు ఎటువంటి సౌకర్యాలు, వసతులు కల్పించకపోగా ఎండలో రోజంతా నలబడి పడిగాపుల కాశారు. ఇప్పటికైనా గ్యాస్ ఎజెన్సీ వారు ప్రజల ఇబ్బందులు తెలుసుకొని వారికి గ్యాస్ ఈకేవైసి తొందరగా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## రక్తదానం

**గజ్వేల్, డిసెంబర్ 29 (ప్రభాతవార్త):** ములుగు మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన గర్భిణి స్త్రీ కోటగిరి పూజకు ఓ-నెగెటివ్ రక్తం అవసరమున్న దని తెలుసుకున్న శేరిపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు అరికెల కరు ణాకర్ గజ్వేల్ పట్టణంలోని శ్రీ పివి నర్సింహ్మారావు బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ రక్తదానం మనిషి ప్రాణాన్ని కాపాడుతుందని, రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనారోగ్యాలకు గురికామన్నారు. తాను ఇప్పటికి 16వ సారి రక్తదానం చేయడం జరిగిందన్నారు. రక్తదానం చేసిన కరుణాకర్‌కు మెమొంటో ఇచ్చి సన్మానించారు.

## ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 29,(ప్రభాతవార్త):** గ్రామంలో గల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు అన్నారు. శక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గాలిగూడ, వీరన్నపేట, పద్మారం, ఎల్కగూడ, జాకారం, గుంజల్‌పహాడ్, మల్కపహాడ్ తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ఆరు గ్యారంటిల అమలుకు కృషి చేస్తుందని అన్నారు. ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, అంజనేయులు, సర్పంచ్ యాదయ్య, వెంకట్‌రాములు, మల్లేష్, యాదగిరి పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ బృందానికి సహకరించండి

**ధారూర్ డిసెంబరు29,ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ బృందాలకు ప్రజలు సహకరించాలని ఎంపిడివో చెన్నారెడ్డి కోరారు.శుక్రవారం ఎంపిడివో కార్యాలయంలో కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ...మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి 14వ విడత సోషల్ ఆడిట్ జరుగుతుందన్నారు.మండలంలోని 32 గ్రామపంచాయతీలు జనవరి 10వరకు మూడు విడతలుగా తనిఖీ నిర్వహిస్తారు.గ్రామాలలో సామాజిక తనిఖీ ముగిసిన తర్వాత మండల స్థాయి ప్రజావేదిక నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఎపిఓ సురేష్,ఈసి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ యాచారం నూతన కమిటీ

**యాచారం డిసెంబరు29,ప్రభాతవార్త :** టిఎస్‌యుటిఎఫ్ యా చారం మండల శాఖ ఆధ్వర్యంలో మండల మహాసభను జడ్పిహె చ్ఎస్ యా చారం హైస్కూల్‌లో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి గాలయ్య ,జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్,జిల్లా కోశాధికారి డాక్టర్ జగన్నాథ్,జిల్లా కార్యదర్శి కిషన్‌చౌవాన్, గణేష్,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బుగ్గరాములు,జిల్లా వోటో కన్వీనర్ వెంకటేష్, టీఎస్‌యుటిఎఫ్ యాచారం మండల నూతన కమిటీలు హాజరైయ్యారు.రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు.యుఎస్‌యుటిఎఫ్ యాచారం మండల అధ్యక్షుడిగా సలవాల నరసింహ,ప్రధాన కార్యదర్శిగా అంజయ్య, ఉపాధ్యక్షులుగా ధనరాజ్,మహిళా ఉపాధ్యక్షురాలుగా అన్న పూర్ణ, కోశాధికారిగా జంగయ్య, జిల్లా కౌన్సిలర్‌గా మోతిలాల్, శ్రీనివాస్ నాయక్,మల్లేష్, వెంకటాచారి, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ ఆంజనేయులు, మండల కార్యదర్శులుగా మదర్,రమేష్ జగదీష్, స్రవంతి,అనురాధ, విజయభా స్కరచారి,స్వరూపరాణి, లక్ష్మీదేవి, అజయ్ రాథోడ్, మహేష్, అరుణమ్మ,మండల వోటో కన్వీనర్ రమేష్,క్రీడా కమిటీ కన్వీనర్ భాస్కర్,సాంస్కృతి కమిటీ కన్వీనర్ అరుణమ్మ,మహిళ విభాగం కన్వీనర్ కృష్ణవేని కో కన్వీనర్ సరిత ఎన్నుకోవడం జరిగింది.తర్వాత రాష్ట్రకార్యదర్శి గాలయ్య మాట్లాడుతూ..రాష్ట్రంలో ఉపాధ్యాయులు సమస్యలపైన నూతన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఆయన సానుకూలంగా స్పందిం చారని ఉపాధ్యాయుల సమస్యలు త్వరలో పరిష్కారిస్తామ న్నారని చెప్పారున్నారు. మంచాల మండ అధ్యకార్యదర్శులు,బాలు నాయక్,అజ్మత్ ఖాన్,మండల ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.



దరకాస్తును స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

## గ్రామసభల్లో ప్రజలు దరఖాస్తులు అందజేయాలి

### ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** ప్రజాపాలన గ్రామ సభల్లో ప్రజలు దరకాస్తులు అందజేయాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆమె పాల్గొని దరకాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా సునీతారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరుగ్యారంటీల పథకాల అమలు కోసం నిర్వహిస్తున్న ప్రజాపాలనలో ప్రజలు దరఖాస్తులు అందజేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం త్వరగా నెరవేర్చాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయామొద్దీన్, బిఆర్ఎస్ నేత అశోక్‌గౌడ్, కౌన్సిలర్ ఇస్రత్‌సిద్ధిఖి దావూద్, రాంచందర్, నాయకులు కుమ్మరి నాగేశ్, బిక్షపతి, ఆంజనేయులుగౌడ్, మున్సిపల్ మేనేజర్ మధుసూధన్ పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన 'ప్రజాపాలన'



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్

**నర్సాపూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీల దరకాస్తుల స్వీకరణలో భాగంగా ఈనెల 28వ తేదీనా ప్రారంబించగా జనవరి 6 వరకు కొనసాగుతుంది. ఈమేరకు నర్సాపూర్ మున్సిపాలిటీ పరిదిలోని 15 వార్డుల్లో గ్రామసభలు నిర్వహించేందుకు ఆదేశాలిచ్చింది. అయితే ఈ నెల 28న నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1 వ వార్డు హన్మంతాపూర్‌లో, 2వ వార్డు ఎన్జీవోస్ కాలనీలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. కాగా రెండవ రోజు శుక్రవారం నర్సాపూర్‌లోని 3 వ వార్డులో, 4 వ వార్డులో ఈ గ్రామ సభలు నిర్వహించారు. ఈమేరకు 3 వార్డులోని గ్రామ సభకు ఎమ్మెల్యే సునీతారెడ్డి హాజరయ్యారు.అంతేగాక మండల పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం ఇబ్రాహీంబాద్, ఎల్లాపూర్, కాగజ్‌మద్దూర్ తదితర గ్రామాల్లో ఈ ప్రజా పాలన గ్రామసభలను నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిఫల్ కమీషనర్ వెంకట్‌గోపాల్ మాట్లాడుతూ ఈ గ్రామసభల్లో మొదటగా ముఖ్యమంత్రి సందేశం వినిపించడం జరుగుతుందన్నారు. ఈ అభయహస్తం గ్యారంటీ పథకాలు మహాలక్ష్మి పథకం, రైతుభరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకం గురించి ప్రజలందరికి వివరించడం జరిగిందన్నారు. గ్రామసభలకు వచ్చిన ప్రజల సౌకర్యార్థం మహిళలకు, పురుషులకు, దివ్యాంగులకు,వయోవృద్ధులకు ప్రత్యేక కౌంటర్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు.అంతేగాక టెంట్‌లు, కుర్చిలు తాగునీరు తదితర వసతులు కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, కౌన్సిలర్ లు ఇస్రత్ సిద్ధిఖిదావూద్, ఎరుకలి యాదగిరి, మున్సిపల్ కమీషనర్ వెంకట్ గోపాల్, డిప్యూటీ తహాశీల్దార్ మహేశ్, మున్సిఫల్ మేనేజర్ మధుసూధన్. వైద్య సిబ్బంది,మున్సిఫల్ సిబ్బంది,ఇతర శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డకు పుస్తెలు, మెట్టెలు అందజేత

**మర్కుక్, డిసెంబర్ 29 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన చెక్కలి సుజాత కూతురు చెక్కలి ప్రత్యూష వివాహానికి మర్కుక్ ఎంపిపి పాండుగౌడ్ శుక్రవారం పుస్తెలు, మెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తెమెట్టెలు అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మండల పరిధిలోని నిరుపేదలకు ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటానని పేర్కొన్నారు. ఆయన వెంట గ్రామ నాయకులు జుట్టు సుధాకర్, మేకల శ్రీని వాస్, నేల యాదగిరి, రమేష్ తదితరులు ఉన్నారు.



ప్రైవేటు ఆస్పత్రిని సీజ్ చేస్తున్న డిఎం అండ్ హెచ్ఓ గాయత్రీదేవి

## నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చర్యలు

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని శ్రీధన్వంతర ఆసుపత్రిని శుక్రవారం డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ గాయత్రీదేవి సీజ్ చేశారు. ధన్వంతరి ఆసుపత్రి డాక్టర్ ఇజ్రాయిల్ ఎంబిబిఎస్ అనుమతులకు దరఖాస్తు చేసుకోగా శుక్రవారం గాయత్రీదేవి ఆసుపత్రిని పర్యవేక్షించారు. అక్టోబరు 10, డిసెంబరు 29వ తేదీలలో ఆసుపత్రిలో డాక్టర్ జె.గజానన్ రోగులకు వైద్యం అందిస్తున్నట్లు గుర్తించామన్నారు. డాక్టర్ రోగులకు అవసరం లేకున్నా వివిధ రకాల పరీక్షలు చికిత్సలు చేస్తున్నట్లు గ్రహించినట్లు చెప్పారు. డాక్టర్ గజానన్ అల్లోపిక్ వైద్యం చేయకూడదని హెచ్చరించినా తిరిగి అల్లోపతిక్ వైద్యం చేస్తున్నారని, రోగులను ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకుని ఫార్మసీ విద్యార్హత లేని వారితో నర్సులుగా పనిచేయించుకుంటున్నారన్నారు. అనుమతులు లేని ఆసుపత్రుల వారు జనవరి 10వ తేఈలోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో వైద్యులు యం ప్రసాద్, వి రవి తదితరులు పాల్గొన్నారు.

## జిరాక్సు దరఖాస్తులు చెల్లవు : తహసీల్దార్



ప్రజా పాలన గ్రామ సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ ఈశ్వర్‌రాణి

**చౌటకూరు, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేసే 6 గ్యారంటీ పథకాల కోసం ప్రజలు చేసుకనే ధరఖాస్తు పత్రాలు జిరాక్సు పత్రాలు చెల్లవని తహసీల్దార్ ఈశ్వర్ రాణి సూచించారు. ఈ నెల 28వ తారీఖు నుంచి ప్రజల నుంచి గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభల్లో 6 గ్యారటీల కొరకు ధరఖాస్తులు స్వీకరిస్తున్న విషయం పాఠకులకు విధితమే. ధరఖాస్తు పత్రాలను అధికారులే ప్రజలకు అందిస్తారని తహసీల్దార్ పేర్కొన్నారు. మీ-సేవా కేంద్రాల్లో, జిరాక్సు కేంద్రాల్లోని ధరఖాస్తు పత్రాలు చెల్లవని సూచించారు. అధికారులు అందించే ధరఖాస్తు పత్రాలను పూరించి రేషన్ కార్డు, కుటుంబ సభ్యుల ఆధార్‌కార్డు జిరాక్సు పత్రాలను జత చేసి కుటుంబ సభ్యుడి ఫోటోను అంటించి అధికారులకు అందించాలని తహసీల్దార్ ఈశ్వర్ రాణి మండల ప్రజలకు సూచించారు.

## అభయహస్తం దరఖాస్తులు అమ్మితే చర్యలు

**-మున్సిపల్ కమిషనర్ సుభాష్‌రావు**

**జహీరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ప్రజాపాలనలో భాగంగా అభయహస్తం దరఖాస్తుపత్రాలను జిరాక్సు కేంద్రాల్లో, దుకాణాల్లో అమ్మితే కఠినచర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ సుభాష్‌రావు హెచ్చరించారు. ధరఖాస్తు పత్రాలను అధికారులు ఆయా వార్డులోని ఇండ్లకు చేరుకుని ప్రజలకు అందిస్తారన్నారు. ప్రజలు అధికారులు అందించే ధరఖాస్తు పత్రాలను మాత్రమే వినియోగించాలని, జిరాక్సు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధరఖాస్తు పత్రాలు అందిస్తే పనికిరావని సూచించారు.

## అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం



తడ్కల్ ప్రజా పాలన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**కంగ్టి, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని తడ్కల్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్ఞానదేవ్‌ను ప్రజా పరిపాలన గురించి ప్రశ్నించగా దరఖాస్తుల కొరత వల్ల ప్రజలందరికి ఇవ్వలేకపోయామని పేర్కొనడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో నుంచే డిపిఓ సురేష్‌మోహన్‌తో చరవాణిలో ఎమ్మెల్యే విషయాన్ని వివరించగా గ్రామాల్లోని కుటుంబాలకు సరిపడా దరఖాస్తు పత్రాలు అందించినట్లు డిపిఓ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ ఎన్ వెంకటేష్, సర్పంచ్ మనోహర్, మాజీ ఎంపిపి పండరినాయక్, మాజీ జడ్పీటిసి సర్ధార్ నాయక్, కో-ఆప్షన్ సభ్యులు హైమద్ పాల్గొన్నారు.

## అవినీతి పాలనను అంతం చేసేందుకు ప్రజా పాలన

**-ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు**

**పాపన్నపేట, డిసెంరు 29, ప్రభాతవార్త:** అరాచక, అవినీతి పాలనను అంతం చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని కొనసాగిస్తోందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. శుక్రవారం పాపన్నపేటలో ఐకెపి సమావేశమందిరంలో ఎంపిపి చందన ప్రశాంత్ రెడ్డితో కలిసి ఆయా గ్రామాల్లోని 53 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారంటీల పథకాలు, సంక్షేమ పథకాలు అందించి ప్రజల ప్రభుత్వంగా నిరూపిస్తామన్నారు.

**ఎంగేజ్‌మెంట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే...**

పాపన్నపేటకు చెందిన ముశెట్టి కిష్టయ్య కుమార్తె ఎంగేజ్‌మెంట్‌కు మంజీరా గార్డెన్‌లో నిర్వహించగా ఎమ్మెల్యే రోహిత్‌రావు హాజరై ముశెట్టి కిష్టయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

**ఇబ్బందులు పడ్డ లబ్దిదారులు, ప్రజాప్రతినిధులు...**

ఐకెపి కార్యాలయంలో ఎమ్మెల్యే రోహిత్‌రావు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి చేయనున్నారని అధికారులకు తెలిసినా కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో లబ్దిదారులు, అవస్థలు పడాల్సి వచ్చిందని ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. కార్యాలయం బయటే నిలబడాల్సిన దుస్థితి దాపురించిందని లబ్దిదారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయాకార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, మండల కో-ఆప్షన్ సభ్యులు గౌస్, ఎంపిటిసి సభ్యులు రమేష్, శ్రీనివాస్, సర్పంచులు బాపురెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు, నాయకులు నరేందర్‌గౌడ్, సత్యనారాయణ, నిట్టలక్ష్మప్ప, గడ్డం నారాయణ, బాబర్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

**అవినీతి రహిత పాలనకు కృషి...**

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 29,ప్రభాతవార్త:** అవినీతిరహిత పాలనకు కృషి చేస్తానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో 72 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ,షాధిముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తామని, నమ్మి గెలిపించిన ప్రజలకు న్యాయం చేస్తామని ఆయన హామి ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ హాయాంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యం అని అన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజాపాలన ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. అంతకు ముందు గవ్వలపల్లిలోని గణపతి దేవాయలంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్ధార్ చంద్రశేఖర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మహేందర్‌గౌడ్, జడ్పీటీసీ సభ్యురాలు పట్లోరి మాధవి, పట్టణ సర్పంచి రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ సత్యంగౌడ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు శివకుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకులు శ్రీమన్నారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి, గంగా నరేందర్, మాజీ ఎంపీపీ అరుణ,నీరజాగౌడ్, నాయకులు కోడూరి రమేష్‌గౌడ్, ప్రభాకర్, తీగుళ్ల బిక్షపతి, సాయిలు,దశరథం, మీనా, జీవన్ పాల్గొన్నారు.



హత్నూర గ్రామసభలో పాల్గొన్న సునీతాలక్ష్మారెడ్డి



సుల్తాన్‌పూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్‌డిఓ పాండు



గొడిగార్‌పల్లిలో మాట్లాడుతున్న తహసీల్దార్ హసీనా బేగం



రాణాపూర్‌లో మాట్లాడుతున్న సుభాన్‌పాటిల్



మిర్జాపూర్ ప్రజా పాలన సభలో ధరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



ఆర్‌సిపురంలో దరఖాస్తు పత్రాలను స్వీకరిస్తున్న దృశ్యం

# రెండో రోజూ కొనసాగిన ప్రజాపాలన గ్రామసభలు

### ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిన అధికారులు

**హత్నూర డిసెంబరు 29, ప్రభాతవార్త:** ప్రజాపాలన గ్రామసభలు శుక్రవారం రెండోరోజు హత్నూర, పల్పనూర్, బోర్పట్ల, శేర్‌ఖాన్‌పల్లి, కాసాల, లక్మాతండా గ్రామ పంచాయతీలలో జరిగాయి. ఈ సందర్భంగా గ్రామస్థులు ఇచ్చే దరఖాస్తులు స్వీరించడానికి అధికారులు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. స్థానికులు అధిక సంఖ్యలో గ్రామ సభలకు చేరుకొని దరఖాస్తులు అందజేశారు. హత్నూర, లక్మాతండాలలో జరిగిన గ్రామసభలలో స్థానిక ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మండల ప్రత్యేకఅధికారిని స్వప్న, ఎంపిపి నర్సింలు, జడ్పీటిసి ఆంజనేయుల, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కాసాల, హత్నూర గ్రామాలలో సంగారెడ్డి ఆర్డీఓ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. హత్నూర గ్రామసభకు హాజరైన ప్రజలకు సరిపోను దరఖాస్తుఫారాలు అందకపోవడంతో కొద్దిసేపు అధికారులతో వాగ్వాదానికి దిగారు. అందరికి సరిపోను దరఖాస్తు ఫారాలను అందిం చామని మండల ఇన్‌చార్జి అధికారి, జడ్పీ డిప్యూటీ సిఇఓ స్వప్న తెలిపారు.

**సుల్తాన్‌పూర్‌లో...**

**పుల్కల్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** మండలంలోని సుల్తాన్‌పూర్, టార్డన్‌పల్లి గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజలు అందచేసిన దరఖాస్తులను ఆర్‌డిఓ పాండు స్వీకరించారు. ఈ నెల 6వ తేదీవరకు దరఖాస్తులు చేసుకోవచ్చని, జిరాక్సు దరఖాస్తులు చెల్లవని, అధికారులు అందించే దరఖాసులే వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో చౌటకూరు తహసీల్దార్ ఈశ్వర్‌రాణి, పుల్కల్ ఎంపిఓ శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

**లాల్‌సింగ్ తండాలో...**

మండలంలోని లాల్‌సింగ్ తండాలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ప్రజల నుంచి ఎంపిడిఓ జయలక్ష్మి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు మంజు నాయక్, ఉపసర్పంచ్ ఓం ప్రకాష్, పాండురంగం, సురేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

**లబ్దిదారుల గుర్తింపుకే ప్రజాపాలన సభలు...**

**జహీరాబాద్(మొగుడంపల్లి), డిసెంబర్ 29, ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైనవారికి అందించేందుకే ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహిస్తూ ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తహసీల్దార్ హసీనా బేగం అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలం గొడిగార్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో తహసీల్దార్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మురళి, ఎంపిఓ, గ్రామ సర్పంచ్ పెంటప్ప, పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.

**రాణాపూర్‌లో...**

**మనూర్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే 6 గ్యారంటీ పథకాలను అర్హులకు అందించేందుకే ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఆ పార్టీ మండల అధ్యక్షులు సుభాష్‌పాటిల్ అన్నారు. మండలంలోని రానాపూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో సుభాష్‌రావు పాటిల్ పాల్గొని ప్రసంగించారు. జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని, అధికారుల నుంచి విధిగా రశీదులు పొందాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్లేశం, ఏఈ బాలింగం, ఏఈఓ సాయికిరణ్, పంచాయతీ కార్యదర్శి సంజయ్, సర్పంచ్ దినకర్, మాజీ సర్పంచ్ రాజు, కిషన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పండరి, రాజు, నాగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**న్యాల్‌కల్ మండలంలో...**

**న్యాల్‌కల్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** మండలంలోని మిర్జాపూర్(బి), న్యామతాబాద్, ఖలీల్‌పూర్, వడ్డి గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. ఆయాగ్రామాల్లో నిర్వహించిన సభల్లో ప్రజలు అందచేసిన దరఖాస్తులను అధికారులు స్వీకరించి రశీదులు అందచేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ భానుకిరణ్, ఎంపిడి వెంకటొరెడ్డి, ఎంపిఓ సురేష్, డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో...**

**రామచంద్రాపురం, డిసెంబరు 29, ప్రభాతవార్త:** అర్హులైన పేదల సంక్షేమానికే ప్రభుత్వం ప్రజా పాలనను నిర్వహిస్తున్నట్లు డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు పేర్కొన్నారు. శుక్రవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, తహసీల్దార్ సంగ్రాంరెడ్డి, ప్రత్యేక అధికారి మాణిక్యం, కొల్లూర్ సిఐ సంజయ్‌కుమార్‌తో కలసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్‌రావు మాట్లాడుతూ ప్రజలు ధరఖాస్తులు అందించి రశీదులు పొందాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సరితశ్రీనివాస్‌రెడ్డి, పావనిరవీందర్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలకమర్రి ప్రభాకర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, జిల్లా మైనార్టీ కన్వీనర్ వాజీద్, నాయకులు తూర్పు శ్రీనివాస్, వీరారెడ్డి పాల్గొన్నారు.



ఆర్‌సిపురంలో దరఖాస్తుపత్రాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే**

**రామచంద్రాపురం, డిసెంబరు 29,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సూచించారు. శుక్రవారం రామచంద్రాపురం డివిజన్‌పరిధిలోని జీహెచ్‌ఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దరఖాస్తులు నింపడంలో వృద్ధులకు, నిరక్షరాస్యులకు అధికారులు, విద్యావంతులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, నాయకులు ఆదర్శ్‌రెడ్డి, పరమేష్‌యాదవ్, కుమార్‌గౌడ్, ఐలేష్‌యాదవ్, జీహెచ్‌ఎంసి డిప్యూటీకమిషనర్ సురేష్ పాల్గొన్నారు.



ఎర్దనూర్‌లో ఇసుకు ఫిల్టర్‌ను ధ్వంసం చేస్తున్న అధికారులు

## ఇసుకు ఫిల్టర్‌ల కూల్చివేత

**కంది, డిసెంబరు 29, ప్రభాతవార్త:** మండలంలోని బ్యాతోల్, ఎర్దనూర్ గ్రామాల్లోని ఇసుక ఫిల్టర్‌లను ద్వంసం చేసినట్లు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రాంరెడ్డి తెలిపారు. ఆయా గ్రామాల్లో అమ్మకానికి సిద్ధంగ ఉంచిన ఇసుక ఫిల్టర్‌లను జెసిబి సహాయంతో కూల్చేసినట్లు పేర్కొన్నారు. అక్రమంగా ఇసుక ఫిల్టర్‌లు ఏర్పాటుచేస్తే కఠినచర్యలు తప్పవని వెంకట్‌రాంరెడ్డి హెచ్చరించారు

## సైబర్‌క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన



కుచన్‌పల్లి పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించిన పోలీసులు

**హవేళీఘనపూర్, డిసెంబర్ 29,ప్రభాతవార్త:** మండలంలోని కుచన్‌పల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం మేలుకొలుపు కళాబృందంచే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏఎస్ఐ రాజు హాజరై విద్యార్థులకు సైబర్ క్రైమ్ బాల్య వివాహాలు అంటరానితనం, బాల కార్మికులు వెట్టిచాకిరి ప్రేమ వివాహాలు మోసాలు ఉన్నత చదువులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కళాబృందం సభ్యులు పాటలతో మరియు ఇంద్రజాలంతో విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జనార్ధన్, ప్రధానోపధ్యాయుడు మధుమోహన్, కళాబృందం సభ్యులు ఇసాక్ విటల్, వర ప్రసాద్,(లడ్డు), ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

**హవేళీఘనపూర్, డిసెంబర్ 29,ప్రభాతవార్త:** మెదక్ కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు మంజుల సావిత్రి శుక్రవారం నాడు జిల్లా ప్రెసిడెంట్ మేకల ఆంజనేయులు గౌడ్‌ను శాలువాతో సన్మాంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు మంజు, సిద్దగిరి గౌడ్ మాట్లాడుతూ మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని సన్మాన కార్యక్రమంలో రామాయంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు సుజాత, నిజాంపేట మండల రైతు కిసాన్ సెల్ అధ్యక్షులు చంద్రయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిద్దగిరి గౌడ్, సురేష్, మోహన్ దాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షున్ని సన్మానిస్తున్న దృశ్యం



మీర్జాపల్లిలో ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీడీవో ప్రవీణ్

## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 29,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ప్రవీణ్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలో మిర్జాపల్లి, మిర్జాపల్లి తండా, కామారం, కామారం తండాలలో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. ప్రభుత్వం అందించే ఐదు పథకాలను 649 మంది దరఖాస్తు చేసుకున్నారని, ఇతర సమస్యలపై 126 మంది అర్జీ పెట్టుకున్నట్లు ఆయన వివరించారు. ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ



బొల్లారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

**పటాన్‌చెరు,డిసెంబర్ 29,ప్రభాతవార్త:** నిస్సహాయులైన అర్హులు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందించాలన్న ముఖ్య ఉద్దేశంతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించిందని జెట్లింగ్ శివసాయి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో రెండవ రోజు 14వ వార్డు వినాయక నగర్ కాలనీలో అభయహస్తం ఆరు గ్యారెంటీలు అమలును అర్హులైన పేదలకు పారదర్శకంగా అందించాలనే ఉద్దేశంతో ప్రజా పాలన ద్వారా దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తున్న విషయంపై పర్యవేక్షించినా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెట్లింగ్ శివసాయి, బొల్లారం మున్సిపల్ ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేది వరకు పది రోజులు ధరఖాస్తులను స్వీకరిస్తామన్నారు.

## అల్గోల్ ప్రజా పాలన సభలో దరఖాస్తుల స్వీకరణ

**జహీరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:**

మండలంలోని అల్గోల్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో గ్రామ సర్పంచ్ జ్యోతి మోహన్ ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. జనవరి 6వ తారీఖు వరకు ప్రజలు తమ ధరఖాస్తులను అధికారులకు అందచేయవచ్చని సర్పంచ్ ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ పి సుమతి, తహసీల్దార్ ఎస్ రవీందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న సర్పంచ్ జ్యోతి మోహన్



ఆందోళ చేస్తున్న హత్నూర దళిత కుటుంబాలు

## దళితుల భూములకు రక్షణ కల్పించండి

**హత్నూర, డిసెంబరు 29: ప్రభాతవార్త:** దళితుల భూములకు రక్షణ కల్పించాలంటూ హత్నూర గ్రామానికి చెందిన దళిత కుటుంబాలు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. హత్నూర గ్రామం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు కాలినడకన వెళ్లి ఆందోళన నిర్వహించి అధికారులకు వినతిపత్రంను అందజేశారు. న్యాయం చేయాలని వారు నినాదాలు ఇచ్చారు. హత్నూర గ్రామ సర్వే నెంబర్ 112లో తమ తమ కుటుంబీకుల పేరున 1954వ సంవత్సరం నుంచి 2020 వరకు రికార్డులలో పేర్లు నమోదయ్యాయని వారు పేర్కొన్నారు. తమకు చెందిన 7 ఎకరాల 30 గుంటల భూమిని అక్రమంగా, పెద్ద నాయకులు తమ పేరున పట్టా మార్చుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ భూమీలోకి తమను రానివ్వకుండా ఫెన్సింగ్ వేశారని తెలిపారు. తమకు జరిగిన అన్యాయంపై అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని వారు వినతిపత్రాన్ని స్థానికి ఆర్ఐ శ్రీనివాస్‌కు అందజేశారు. కార్యక్రమంలో బాధిత కుటుంబాల సభ్యులు, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు మైసగళ్ళ బుచ్చేంద్ర, నాయకులు ఎం.సాయిలు, ఎం.మల్లేశం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలు

**తోగిట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి**

**చిన్నశంకరంపేట,డిసెంబర్ 29,ప్రభాతవార్త:** దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని, ప్రతి ఒక్కరు అధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని తోగిట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి తెలిపారు. శుక్రవారం మండల పరిధి గవ్వలపల్లిలోని మహా గణపతి దేవాలయ రెండవ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరిలో దైవ చింతన కలిగి ఉండాలని అప్పుడే మానవ జన్మకు సార్ధకత ఏర్పడుతుందన్నారు. ఉత్సవాలలో భాగంగా స్వామి వారికి అభిషేకం, హోమం, రక్షా బంధనం కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులను చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు హనుమంతరావు, ఉదయభాస్కర్, రాఘవేంద్ర పంతులు, పట్టణ సర్పంచి రాజిరెడ్డి, జంగరాయి సొసైటి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శ్రీమన్నారాయణరెడ్డి, గంగానరేందర్, సుధాకర్, బిక్షపతి పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఫరీదుద్దీన్‌కు ఘన నివాళి

**జహీరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** మాజీ మంత్రి మహ్మద్ ఫరీదుద్దీన్ ద్వితీయ వర్ధంతి వేడుకలను శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. ఫరీదుద్దీన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఫరీదుద్దీన్ నియోజకవర్గానికి చేసిన సేవలను ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌నాయకులు, మాజీ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు మహ్మద్ తన్వీర్, గుడప్ప, రామకృష్ణారెడ్డి, విజయ్ కుమార్, తట్టు నారాయణ, మచ్చేందర్, వెంకటేశం, వినీల నరేష్, మంకాల్ సుభాష్, అల్లాడి నర్సింలు, ముత్యాల చందు, అబ్దుల్లా, యూనిస్, రాములు నేత, మోతిరాం, బండి మోహన్, అక్బర్, పున్యమ్మ, రంగ అరుణ్, యాకూబ్, శ్రీకాంత్‌రెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఫరీదుద్దీన్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, తదితరులు